క్లుప్తంగా

పరిశుభ్రత పాటించాలి

ఖానాపురం : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రిన్సిపాల్ శేషాచారి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి సదానందం,అధ్యాపకులు విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నేతలకు బుద్ధి చెప్పాలి

నల్లబెల్లి: మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసగిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల్లో ప్రజలు తగినబుద్ధి చెప్పాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. రుద్రగూడెంకు చెందిన గంగారపు వినయ్‌ని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మండల కన్వీనర్‌గా నియమించినట్లు ప్రకటించారు. సమావేశంలో నాయకులు వేల్పుల ఆంజనేయులు, కొట్టె శ్రవన్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

గీసుకొండ: మండలంలోని మరియపురం సెయింట్ జాన్స్ పాఠశాలలో 1998 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా పాఠశాలకు కుర్చీలు, డెస్క్ ఆఫీస్ టేబుళ్లను అందజేశారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, సిస్టర్ ఫ్రాన్సీన, మేరి, టీచర్లు పాల్గొన్నారు.

కొలన్‌పల్లి గ్రామ కమిటీ

రాయపర్తి: మండలంలోని కొలన్‌పల్లి బీఆర్‌ఎస్ యూత్ కమిటీని శనివారం ఎన్నుకున్నట్లు మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా పనికర నాగరాజు, ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి రాజు, కోశాధికారిగా నాగండ్ల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గజ్జి అనిల్, ప్రచార కార్యదర్శిగా గాదరి మహేందర్‌తో పాటు డైరెక్టర్లుగా డైరెక్టర్లను ఎన్నుకున్నారు. సలహాదారులుగా భాస్కర్, నాగరాజు, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌లుగా నాగరాజు, మహేందర్‌లను ఎన్నిక చేసినట్లు తెలిపారు.

'పెద్ది'కే మాదిగ హక్కుల దండోరా మద్దతు

దుగ్గొండి: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికే మాదిగ హక్కుల దండోరా పూర్తి మద్దతు ఇస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్ అన్నారు. మాదిగ హక్కుల దండోరా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చే మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి కొట్టె శ్రవణ్‌కుమార్, కాయిత ప్రసాద్, గద్దల మహేష్ పాల్గొన్నారు.

పట్టు రైతులకు అవగాహన సదస్సు

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావిలో పట్టు రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పట్టు పరిశోధన స్థానం శాస్త్రవేత్త రాఘవేంద్ర మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల వల్ల కొన్ని నెలలుగా పట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జేడీఎస్ అనసూయ, ఏఎస్‌ఓలు సంజీవరెడ్డి, అరవింద్, రైతులు నర్సిరెడ్డి, కృష్ణ, మల్లయ్య, విజేందర్, శ్రావణ్, మోహన్, రాజుకుమార్, కళింగరాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పత్తిపాకలో విచారణ

నెక్కొండ: మండలంలోని పత్తిపాక గ్రామంలో ఆసరా పింఛన్ పంపిణీలో జరిగిన అవకతవకలపై శనివారం విచారణ చేపట్టామని డీఆర్‌డీఏ ఏపీఓ (పింఛన్ విభాగం) పరమాత్మ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వితంతు పింఛనుదారు చాగంటి యాకలక్ష్మిలతోపాటు కుటుంబ సభ్యులు, గ్రామ కార్యదర్శి ఒంటేరు రాకేష్, పోస్టల్ బీపీఎం రామారావును వేర్వేరుగా విచారించారు. ఈ సందర్భంగా పరమాత్మ మాట్లాడుతూ లబ్ధిదారు యాకలక్ష్మి ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో విచారణ జరిపామని ఆయన తెలిపారు. నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తామని పేర్కొన్నారు. విచారణలో జిల్లా విజిలెన్స్ సెల్ అధికారి భిక్షపతి, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, సూపరింటెండెంట్ జానకీదేవి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

● నర్సంపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి: మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నల్లబెల్లి: తనను ఓడించేందుకు రాత్రికి రాత్రే కలిసిపోయిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిలకు ప్రజలు బుద్ధి చెబుతూ ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న తనను మరోసారి ప్రజలు ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శని వారం ఎన్నికల ప్ర చారం నిర్వహించారు. నాగరాజుపల్లి శివారులోని 238 సర్వేనంబర్‌లో ఉన్న భూమికి ఎప్పుడు పట్టాలిస్తారో స్పష్టమైన హామీ ఇవ్వగలరా అని స్థానికులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. స్పందించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇలాంటి సంస్కృతి మంచిదేనని.. తాను గెలిచిన ఆరు నెలల్లో సర్వే చేసి పట్టాలు రాని రైతులకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వ ప్న, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, నాయకులు చెట్టుపల్లి మురళీధర్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, రాజేశ్వర్ రావు, కోటిలింగాచారి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నర్సంపేటలో ఇంటింటి ప్రచారం..

నర్సంపేట: పట్టణంలో శనివారం 17, 18వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జ్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ప్రచారం చేపట్టారు. 10వ, 20, 15, 01వ వార్డుల్లో కౌన్సిలర్ పద్మప్రసాద్, రావుల ఉమారాణిసతీష్, పైడయ్య, తిరుమల సదానందం ప్రచారం చేపట్టారు.పట్టణంలోని ద్వారకపేటలోని శ్రీవేణు గోపాల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నర్సంపేట రూరల్ : గురిజాలలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. శనివారం ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో ఓటును అభ్యర్థించారు.

చెన్నారావుపేట: ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం నాయకులు పలు గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి సాధకుడు కావాలి

దుగ్గొండి: ఎన్నారై, బీఆర్‌ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ మల్లంపల్లిలో శనివారం బీఆర్‌ఎస్ యూత్ మీట్ నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తోకల నర్సింహారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బూర చందూగౌడ్, మాజీ సర్పంచ్ బైరి లలిత, రమణారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు గుండెబోయిన రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే

● బీఆర్‌ఎస్ పరకాల అభ్యర్థి ధర్మారెడ్డి



గీసుకొండ: కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

గీసుకొండ: అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో అంధకారం నెలకొంటుందని, సాగుకు మోటార్లు నడవని పరిస్థితులు వస్తాయని పరకాల ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం హన్మకొండలోని తన నివాసంలో మండలంలోని ఆరెపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరడానికి వచ్చిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి న అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్‌ఎస్ మండల నాయకులు వీరగోని రాజ్‌కుమార్, నాయకులు రఘుపతిరెడ్డి, విజయ్, పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్లలో బీఆర్‌ఎస్ యూత్ నాయకుల సమావేశంలో ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్, విలీన గ్రామాల ఎన్నికల ఇన్‌చార్జ్ చింతం సదానందం మాటాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కార్పొరేటర్ మనోహర్, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్వల్, రాజు, మధుకర్, లవ్‌రాజు, పాల్గొన్నారు.

పరకాల గడ్డపై 'చల్లా' హ్యాట్రిక్ ఖాయం

సంగెం: పరకాల గడ్డపై హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి గెలవడం ఖాయమని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం అన్నారు. శనివారం మండలంలోని ఆశాలపల్లి, లోహిత, పెద్ద తండా గ్రామాల్లో యూత్ కమిటీ సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కక్కెర్ల బొల్లేబోయిన కిశోర్‌యాదవ్, రవి, నాయకులు జగన్‌మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రావు, ఎల్లస్వామి, భిక్షపతి, సురేష్, యూత్ నాయకులు ప్రవీణ్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు

నర్సంపేట రూరల్ : ప్రయోగాత్మక పరిశీలనలో విద్యార్థులు విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు.మండలంలోని లక్నెపల్లి శివారులోని బిట్స్ కళాశాలలో జావా టెక్నాలజీపై సాంకేతిక శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జావా టెక్నాలజీ విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగాల్లో విద్యార్థులు భవిష్యత్తు కళాశాల నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు జావాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మీఎస్ హరిహరన్, రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్లు, ఏఓ సురేష్, డాక్టర్ కృష్ణ, విజయ్, శ్రీధర్, కోఆర్డినేటర్ రజియా బేగం పాల్గొన్నారు.

ఉపాధిపై అవగాహన సదస్సు

బాలాజీ ఇన్సిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్స్ కళాశాలలో బెంగళూర్‌కు చెందిన ఐసీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో ఫార్మసీరంగంలో విద్య, ఉపాధి, అవకాశాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆ సంస్థ మేనేజర్ అశ్రిత్‌కుమార్ మాట్లాడుతూ ఫార్మసీరంగంలో విద్య, ఉపాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ మనీష్, డాక్టర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

వర్ధంతి సభలను విజయవంతం చేయాలి



ఖానాపురం: కమ్యూనిస్టు విప్లవోద్యమ అమర వీరుల సంస్మరణ సభలను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) జోనల్ కమిటీ నాయకులు ఈరెల్లి రాంచందర్ పిలుపునిచ్చారు. మండలంలోని బుధరావుపేటలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటం జరిగిందన్నారు. సమావేశంలో నాయకులు ఏకాంబ్రం, శేఖర్, చిన్ని, సోమ్లా, అశోక్, ప్రకాశ్, యాకయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

మా కాలనీవైపు వైన్ షాపు వద్దు



కారోబార్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

రాయపర్తి : తమ కాలనీవైపు వైన్ షాపు వద్దని కోరుతూ శనివారం స్థానిక గ్రామపంచాయతీలో కనకమ్మగడ్డ కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు బాషబోయిన విజయ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కాలనీప్రాంతంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చిన్న పిల్లలు అధికంగా ఉన్నారని దీంతో పాటు ముత్యాలమ్మ దేవత ఉందని ఇప్పటి వరకు ఐక్యంగా ఉన్న మా కాలనీప్రాంతంలో వైన్ షాపు ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. జన సంచారం ఉన్న ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వైన్స్ ఏర్పాటు చేయవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసి జీపీలో వినతిపత్రం అందించినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తొడుశెట్టి రామారావు, చెవ్వ సతీష్, మచ్చ సంపత్, చిన్నరాజు, దినేష్, రంజిత్, స్వామి, ఎల్లేశం, ప్రశాంత్, జంపన్న, సోమయ్య, రఘుణమ్మ, యాదలక్ష్మి, విజయ,అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుపరిపాలన

● బీజేపీ వర్ధన్నపేట అభ్యర్థి కొండేటి శ్రీధర్



ఇంటింటి ప్రచారం చేస్తున్న కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట: బీజేపీతోనే సుపరిపాలన సాధ్యమని దేశాన్ని పరిపాలించడంలో ప్రధాని మోదీ ఆదర్శంగా నిలిచారని వర్ధన్నపేట బీజేపీ అభ్యర్థి కొండేటి శ్రీ ధర్ అన్నారు. శనివారం పట్టణంతో పాటు గిరిజన తండాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్ర జల ఆకాంక్షలను నెరవేర్చుతారనే నమ్మకంతో బీఆర్‌ఎస్‌ను నమ్మి ఓటు వేసి గెలిపిస్తే అధికారం చేజిక్కించుకోగానే ప్రజావ్యతిరేక విధానాలు అవలింభిస్తూ పని చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు అందిస్తే వాటి పేర్లు మార్చి పక్కదారి పట్టించారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చీటూరి రాజు, రాజు, అనిల్, రవికుమార్, గిరిప్రసాద్,అనిల్,బాబు,మహేష్, అశోక్, ఎల్లయ్య, రాజు, రవి, కృష్ణంరాజు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సేవ చేస్తా

వర్ధన్నపేట: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) అభ్యర్థి ఇస్సంపెల్లి వేణు అన్నారు. శనివారం వర్ధన్నపేట రిటర్నింగ్ కార్యాలయంలో ఏఐఎఫ్‌బీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అవినీతి నియంతృత్వంతో దోపిడీ చేస్తున్న పార్టీలను ఓడించాలన్నారు. బడా కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తూ ప్రజలపై పన్నుల భారం వేస్తున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య హనుమంతుని తోక లాగా పెరుగుతుంది తప్ప పరిష్కారం లేదని మండి పడ్డారు. ఎన్నికల్లో గెలిపించినట్లయితే ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు.

అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిన 'అరూరి'



పర్వతగిరి: ఏనుగల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

వర్ధన్నపేట: వర్ధన్నపేట ఎమ్మెల్యేగా 'అరూరి'ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కౌన్సిలర్ కోదాటి పద్మ దేవందర్‌రావు కోరారు. శనివారం పట్టణంలోని 8వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరీ చేయించి జిల్లాలోనే ముందంజలో ఉంచారన్నారు. కార్యక్రమంలో నాయకులు బక్కతట్ల రాజు, పూజారి శ్రీనివాస్, రాజు, బక్కతట్ల శ్రీనివాస్, మార్త సారంగపాణి, శివరాత్రి తురుపతి, ఎండీ సాదక్‌అలీ, బొజ్జ జనార్దన్, అశోక్, రాము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తల బైక్ ర్యాలీ

పర్వతగిరి: మండలంలోని ఏనుగల్, చింతనెక్కొండ, కొంకపాక, పర్వతగిరి, కల్లెడ, బూర్గుమళ్ల, రోళ్లకల్, నారాయణపురం, రావూరు గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ కార్యకర్తలు బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షులు మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో గ్రామాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే సంక్షేమ పథకాలు



రాయపర్తి: తిర్మలాయపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖానాపురం: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు అందాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మండల నాయకుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని అన్నారంలో శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గొడుగు రమేష్, బంటి సంతోష్, పృథ్వీ, మహేష్, సీనియర్ నాయకులు సుదర్శన్, వీరన్న నాయక్, మోహన్‌నాయక్, పాల్గొన్నారు.

ఖానాపురం : మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం శనివారం కొనసాగించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరిబాబు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముస్తఫా, సాగర్‌రావు ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు.ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు.

రాయపర్తి: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి హనుమాండ్ల యశస్వినిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని తిర్మలాయపల్లిలో ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, జినుగు రత్నాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, కుమారస్వామి, రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

చెన్నారావుపేట : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తిరుమల్‌రావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమీన్‌పేట శివారులో ఎస్సై తోట మహేందర్, పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నెక్కొండ నుంచి నర్సంపేట వైపు వెళ్తున్న ఆటోలోంచి ఓ వ్యక్తి బ్యాగుతో దిగి అనుమానాస్పదంగా పరుగెడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. అతనిని విచారించగా మహారాష్ట్రకు చెందిన సచిన్‌సు భాష్‌భాగ్ ఆంధ్రప్రదేశ్‌లోని పలాస నుంచి ఎండు గంజాయిని తెచ్చి వరంగల్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్లు పేర్కొన్నాడు. అలాగే 15కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.3.75లక్షలు ఉంటుందని తెలిపారు. సచిన్‌సు భాష్‌భాగ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గంజాయిని పట్టుకున్న సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ సమావేశంలో నెక్కొండ సర్కిల్ సీఐ హథీరాం, చెన్నారావుపేట ఎస్సై, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యస్థాపనకు తరలిరావాలి



మాట్లాడుతున్న మదన్‌కుమార్

చెన్నారావుపేట : బహుజన రాజ్యస్థాపన కోసం ప్రతి ఒక్కరూ తరలిరావాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక శ్రీసిద్దేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మగౌరవం కోసం పోరాడతానని తెలిపారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ అందించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, అధ్యక్షులు బుర్రి సాగర్, గజ్జి దయాకర్, రమేష్, స్వప్న, లక్క స్వామి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

నర్సంపేట రూరల్ : ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ సూచించారు. మండలంలోని గుంటూరుపల్లిలో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సర్పంచ్ కర్నాటి పార్వతమ్మ, కన్జ్యూమర్స్ కౌన్సిల్ స్టేట్ వైస్ చైర్మన్ బూర్గుపల్లి శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఈగ సత్యనారాయణ, యాదగిరి, వెంకటేశ్వర్లు, హెల్పింగ్ హ్యాండ్స్, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రెబల్‌గా పోటీ చేయనున్న రాజు

రాయపర్తి: పాలకుర్తి బీజేపీ రెబల్ అభ్యర్థిగా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త గాడిపెల్లి రాజు పోటీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం స్థానిక అంగడిప్రాంతంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పాలకుర్తి బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన లేగ రామ్మోహన్‌రెడ్డి కార్యకర్తలను పట్టించుకోకపోవడం వల్లే రెబల్‌గా పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 10న సీనియర్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బైక్‌ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అలువాల యాదయ్య, రావుల అనిల్‌కుమార్, తాళ్ల సోమిరెడ్డి, మోహన్‌రెడ్డి, తాళ్ల సందీప్‌రెడ్డి, యాకయ్య, వంగ శ్రీను, తాళ్ల నిఖిల్, వినయ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా తనిఖీలు చేయండి



నర్సంపేట రూరల్ : చెక్ పోస్టును తనిఖీ చేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

నర్సంపేట రూరల్: చెక్‌పోస్టుల వద్ద పోలీసులు, రెవెన్యూ అధికారులతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మండలం మహేశ్వరం శివారులోని వరంగల్–నర్సంపేట ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏసీపీ తిరుమల్, సీఐ రవికుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

ఖానాపురం: ఎన్నికల సమయంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారిపేట శివారులో ఏర్పాటు చేసిన రెండు జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టును శనివారం తనిఖీ చేశారు. ఏసీపీ తిరుమల్, సీఐ కిషన్, ఎస్సై మాధవ్, సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతం చేయాలి

● నర్సంపేట కాంగ్రెస్ అభ్యర్థి మాధవరెడ్డి



నర్సంపేట : సమావేశంలో మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : సీఎం కేసీఆర్ ప్రభుత్వ అవినీతి పాలన ను అంతం చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.లక్ష కోట్లు వెచ్చించి నాణ్యత లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, చింతల సాంబరెడ్డి, రజినీభారతి, సాంబయ్యగౌడ్, జగన్ మోహన్‌రెడ్డి, గోపాల్‌నాయక్, ఖాజాబీ పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి 18వ వార్డులో, 16, 22, 23, 24వ వార్డుల్లో మునిసిపల్ ఫ్లోర్ లీడర్, క్లస్టర్ ఇన్‌చార్జి వేముల సాంబయ్యగౌడ్ ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

చెన్నారావుపేట : మండలంలోని నంబర్ వన్ కాలనీ, పాపయ్యపేట, అమృతండా, ఉప్పరపల్లి గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బర్ల దేవదాస్, కందిక సునీల్, సొసైటీ మాజీ డైరెక్టర్ సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకుల పల్లి ఉప్పలయ్య, కుండె కుమారస్వామి, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు బలుగూరి నరేందర్‌రెడ్డి చేరిన వారిలో ఉన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన వడ్డెరకాలనీ వాసులు



రాయపర్తి: మండలకేంద్రానికి చెందిన వడ్డెర కాలనీకి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా మంత్రి పిలుపుమేరకు తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరినట్లు బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, వడ్డెర కులస్తులు రాజు, ఎల్లయ్య, భిక్షపతి, ఎల్లయ్య, సతీష్, ఉప్పలయ్య, ఎస్.వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.